

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 04 ఆగస్టు 2025

పేజీలు 11


## యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తి



పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

08



రాప్తాడు పంచాయతీ అభివృద్ధిపై
## ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

- తెదేపా సంవత్సరం పాలనలో వేగంగా రాప్తాడు పంచాయతీ అభివృద్ధి
- రూ .2.34 కోట్లతో రాప్తాడు పంచాయతీలో అభివృద్ధి పనులు
- కూటమి ప్రభుత్వానికే ఇది సాధ్యం అంటున్న నేతలు, ప్రజలు

రాప్తాడు మేజర్ న్యూస్ : రాప్తాడు పంచాయితీ తెదేపా పార్టీకి కంచుకోట అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఎమ్మెల్యేగా పరిటాల సునీత పోటీ చేసిన మూడుసార్లు రాప్తాడు పంచాయతీ ప్రజలు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించారు. ఇదంతా స్థానిక తెదేపా నాయకుల ఉమ్మడి కృషితోనే సాధ్యమైంది వారి కృషికి తగ్గటుగానే ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు గ్రామ పంచాయతీ పై ప్రత్యేక దృష్టి సారించి తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి నేతృత్వంలో పంచాయతీ అభివృద్ధికి అడుగులు వేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే రాప్తాడు, గంగలకుంట , రామనేపల్లి గ్రామాల్లో రూ. 2.34 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించారు.

సిసి రోడ్లు : మైనారిటీ కాలనీలో రూ. 90 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు మురికి కాలువల నిర్మాణ పనులు చేపట్టారు, రామనేపల్లి గ్రామంలో ఎనర్జీ ఎస్ పథకం ద్వారా

మిగతా 02

అక్రమ అడ్మిషన్లు చేసేది
## ఆఫీసులోని ఉద్యోగులే...

దళారుల ముద్ర..
దళిత సంఘాలకా?

- గత ఏడాది ప్రవేశ పరిక్ష మెరిట్ లిస్ట్ జాబితాలో మార్కులు,ర్యాంకుల తారుమారే ఉదాహరణ
- ఆఫీసులోని ఉద్యోగులు సీట్లు అమ్ముకుని వ్యాపారాలు చేసుకుంటే చర్యలుండవా ?
- ఈ ఏడాది కూడా ఆఫీసు బయట విద్యార్థుల తల్లితండ్రులతో ఓ ఉద్యోగి సీట్ల బేరాసారాలు
- అంబేద్కర్ గురుకుల పాఠశాలల డిసివో కార్యాలయంలోని సిసి కెమెరాలే సాక్ష్యాలు
- నూతన అడ్మిషన్లపై పాఠశాలలకు వెళ్లి విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి..

05

















## వర్షం కోసం వెంకటాద్రిపల్లి గ్రామంలో పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామంలో వర్షాలు పడాలని జూలై 29వ తేదీ నుండి ఆగస్టు 4వ తేదీ వరకు శ్రీమద్విరాట్ పర్వ పఠనము పండితులు చదివి వినిపించడం జరిగింది. రైతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరుణుడు కోసం గ్రామంలో పెద్దల ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పర్వ పఠనం చేయించడం జరుగుతుందని అంతేగాక గత నెల రోజుల నుంచి వర్షాలు జాడలేదని వేసిన పంటలు ఎండుతున్నాయని అందువల్ల శ్రీ మద్విరాట్ పర్వ పఠనం చేస్తే వర్షాల వస్తాయని నమ్మకముందని అందువల్ల గ్రామంలో శ్రీ మద్విరాట్ పర్వ పఠనం చేయించడం జరిగిందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండితులు, రైతులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ మహాసభకు తరలిన మండల వీర శైవులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : గుంతకల్లులో ఆదివారం జరిగిన అఖిలభారత వీరశైవ మహాసభ కార్యక్రమానికి కనేకల్ మండల వీర శైవ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అఖిలభారత వీరశైవుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు దండి శివానంద మాట్లాడుతూ వీరశైవ సామాజిక వర్గాన్ని ఓబీసీలో చేర్చాలని ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. వీరశైవు లంతా క్రమశిక్షణతో ఏకతాటిపైకి ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని సూచించారు, వేలూరి మరియప్ప మాట్లాడుతూ వీరశైవులంతా ఆ శివ నామస్మరణతో మన కుల ఆచారం సాంప్రదాయాల ప్రకారం నడుచుకో వాలన్నారు. వీర శైవుల సామాజిక వర్గంలో కూడా ఎంతోమంది వెనుకబడిన వారు కూడా ఉన్నారని వారికి సామాజిక న్యాయం జరగాలంటే వీర సైవులను ఓబీసీ కేటగిరీ లోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీర శివ, మెంబర్స్ నటరాజ్, వేలూరు మరియప్ప, తిప్పేస్వామి, శరభన గౌడ్, మహేష్ గౌడ్, నాగరాజ్, వరదరాజు తదితరులు తరలి వెళ్లారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల సమస్యలను పరిష్కరించాలి

### ఆగస్టు 5 వ తేదీన చలో విజయవాడకు రాష్ట్రంలోని సర్పంచులు అందరూ తరలిరావాలి : పత్తిపాటి రమేష్ రెడ్డి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నుంచి ఏడు నెలల క్రితం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు 1,121కోట్లను తక్షణం గ్రామ పంచాయతీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ, ఆగస్టు 5వ తేదీన చలో విజయవాడకు రాష్ట్రంలోని ఉన్న సర్పంచ్లందరూ తరలిరావాలని అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం సర్పంచ్లు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మరియు ఓబులాపురం సర్పంచ్ పత్తిపాటి రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సర్పంచుల సమస్యలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి సమస్యల పరిష్కారం చేయాలని సర్పంచులు సంఘ రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్ ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం 2024 - 25 ఆర్థిక సంవత్సరం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను 1121 కోట్ల రూపాయలను గత ఏడు నెలలుగా విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గత డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు పంపినా నేటి వరకు నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేయకపోవడం బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల సమస్యలు సర్పంచులకు గౌరవ వేతనం పెంచాలని, ఉపాధి హామీ పథకం ద్వారా పనులను గ్రామపంచాయతీలు ద్వారానే నిర్వహించాలన్నారు. సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి గ్రామపంచాయతీలకు రావలసిన నిధులను హక్కులను కాపాడాలని కోరారు.

# రాప్తాడు పంచాయతీ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి





▸▸ మొదటి పేజీ తరువాయి

రూ. 12 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణం, రాప్తాడులో రూ.38 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రూ. 10 లక్షలతో సిసి రోడ్లు నిర్మించారు.బీసీ బాలల వసతి గృహంలో రూ.16 లక్షలతో మరమ్మతులు చేయించారు.ఆటోనగర్, కస్తూర్బా ,ఆదర్శ పాఠశాల ప్రాంతాల్లో వర్షాకాలంలో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే దాదాపు రూ. 8 లక్షలతో మట్టి రోడ్డు పనులు నిర్మించారు. పండమేరు వంకలో పంచాయతీ నిధులు రూ .4 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణం, పండమేరు వంక ఉధృతంగా ప్రవహించి రోడ్డు మొత్తం ప్రవాహంలో కొట్టుకుపోయి రాకపోకలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో సర్పంచ్ తిరుపాల్ ,గ్రామస్తులు ఎమ్మెల్యేసునీత దృష్టికి తీసుకువెళ్లి మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.24 లక్షలతో గ్రంథాలయం నిర్మాణం జరుగుతుంది. పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు రాప్తాడు, గంగలకుంట , రామనేపల్లి గ్రామాల్లో పరిటాల రవీంద్ర ట్రస్టు ద్వారా దాదాపు రూ .7 లక్షల ఖర్చు చేసి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు త్రాగునీటిని అందిస్తున్నారు. గంగలకుంట గ్రామంలో పాఠశాలలో నూతనంగా తరగతి గది నిర్మాణం చేపట్టబోతున్నారు. రాప్తాడు పంచాయతీలో కమ్యూనిటీ భవనము రచ్చ కట్టలు పూర్తిగా పాడైపోయి అధ్వానంగా ఉన్న తరుణంలో పంచాయతీ నిధులు రూ. 8 లక్షల మంజూరు చేసి సుందరీకరణగా నిర్మించారు .

**గోకులం షెడ్ల నిర్మాణం :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎనర్జీఎస్ పథకం ద్వారా రాప్తాడులో రూ. 14 లక్షలతో 8 గోకులం షెడ్లను నిర్మించారు. గ్రామపంచాయతీలో ఎక్కడ నీటి సమస్య లేకుండా రామినేపల్లి , రాప్తాడులో నూతన బోర్లు వేయించారు నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, తెదేపా ఇంచార్జ్ ధర్మారపు మురళి దృఢ నిశ్చయంతో ఉన్నారని స్పష్టమవుతోంది దానిలో భాగంగానే పండ మేరు వంక పక్కన ప్రభుత్వ భూమిలో ప్రశాంత వాతావరణం ఉండేలా పార్క్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. ఒక సంవత్సరం కాలంలోనే పంచాయతీనీ ఇంత అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని స్థానిక నేతలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే కాలంలో జాకీ స్థలంలో రేమాండ్స్ కంపెనీని స్థాపించి యువతకు ఉపాధి కల్పించి పంచాయతీని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని పంచాయతీ ప్రజలు, యువత ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.





### చెర్లోపల్లిలో గ్రామసభ

## పలు విషయాలపై అవగాహన

### రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామసభలో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో సాంకేతిక నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్యవివాహాల గురించి, రోడ్డు భద్రత నియమాలు గురించి ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు.. అంతేకాకుండా గ్రామంలో 2016 సంవత్సరంలో జరిగిన హత్య కేసులో యావ జీవ శిక్ష అనుభవించి ఇటీవలే విడుదలైన రౌడీ షీటర్ కు కౌన్సిలింగ్ ఇచ్చి సత్ప్రవర్తనతో ప్రజలతో మెలగాలని హెచ్చరించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో రీ సర్వే కారణంగా రైతులకు మధ్య ఉన్న తగాదాలను పొలం వద్దకు వెళ్లి ఇరువురికి సామరస్యంగా సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు... ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీస్ రంగారెడ్డి పాల్గొన్నారు.

# జిబిసికు నీరు విడుదల





**• 250 క్యూసెక్కుల నీటి మళ్లింపు • ఆయకట్టు చివరి భూములకు నీరందిస్తాం**

విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని నింబగల్లు గ్రామం వద్ద ఉన్న గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ 0/0 హెడ్ వద్ద ఉన్న జిబిసి సెక్టర్లను ఎత్తి ఆదివారం జి బి సి ప్రెసిడెంట్, అధికారులు నీటిని విడుదల చేశారు. గంగ పూజ చేసి 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిబిసి డి ఈఈ మంజునాథ్, జిబిసి ప్రెసిడెంట్ బొమ్మయ్య గారి మారయ్యలు మాట్లాడుతూ జిబిసి కాలువ నుంచి 250 క్యూసెక్కుల నీటిని తాగు, సాగునీటి అవసరాలకు విడుదల చేశామని, నేటి (సోమవారం) నుంచి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జి బి సి కింద 15,850 ఎకరాలకు సాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆయకట్టు చివరి భూములకు మూడు రోజుల్లో నీరు చేరుతాయన్నారు. తెదేపా నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈసారి జిబిసికాలువకు రూ.కోటి 27 లక్షలతో పనులు చేపట్టామని, అందులో 27 పనులను చేసినట్లు తెలిపారు. కాలువలో ఉన్న పూడిక, కంప చెట్లు తొలగింపు, లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈసారి ప్రతి ఎకరాకు నీరందిస్తామని అన్నారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో పాలకులు తాగు, సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసారని, కాలువల్లో గంప మట్టి పనులు చేపట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో కాలువ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేయించారని కొనియాడారు. ఆర్థిక మంత్రి కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ఆయకట్టు రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. తాగు, సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించుకోవాలని సూచించారు. జి బి సి కాలువకు నీరు విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జి బి సి ఏఈఈ లు ఎస్. షర్ఫుద్దీన్, పవన్ కుమార్, గడేకల్, డోనేకల్, హావలిగి డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షులు మేకల భీమన్న, కారెన్న, జింకా మారెన్న,తెదేపా నాయకులు వేల్పుమడుగు సర్పంచ్ తిప్పారెడ్డి, డోనేకల్ శ్రీనివాసులు, సీతారాములు, బళ్లారి శ్రీనివాసులు, పరమేష్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## రెండో విడతలోనైనా మిగతా 13 వేల రూపాయలు ఒకేసారి రైతుల ఖాతాల్లోకి జమ చేయాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్



కూడేరు మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కూడేరు మండల కేంద్రంలో శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రెండో విడతలోనైనా మిగతా 13000 రూపాయలు ఒకేసారి రైతులకు ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాయుడు మాట్లాడుతూ.. రైతు కార్యక్రమాన్ని ప్రభుత్వాధికారులు టిడిపి నాయకులు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం కార్యక్రమంల నిర్వహించడం జరిగింది ఇందులో ఎవరు రైతులు పాల్గొనకపోయినా టిడిపి పార్టీకి సంబంధించిన కొంతమంది రైతులే ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాత సుఖీభవ కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని ఈ సీజన్లో చంద్రబాబు రైతులు ఖాతాల్లో జమ చేసి అందరికీ మంచిది చేశాడని వారికి వారే ప్రకటనలు ఇచ్చుకుంటూ గొప్పలు చెప్పుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలోకి అఖిల భారత రైతు కూలీ సంఘం ఇన్వాల్వ్ అవుతూ జేసీ జాయింట్ కలెక్టర్ గారితో కామ్రేడ్ రాయుడు మాట్లాడుతూ ఈ సీజన్లో అన్నదాత సుఖీభవ పేరుతో రైతుల ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు మొత్తం 7వేల రూపాయలు జమ చేయడం సంతోషం అయినటువంటి విషయమే కాకపోతే 2024 ఎన్నికల్లో కుటుంబ ప్రభుత్వం చెప్పినటువంటి వాగ్దానాల్లో అన్నదాతలకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి ఏరా గెలిచిన తర్వాత అధికార పగ్గాలు చేతికి పట్టుకున్న తర్వాత అది కూడా సంవత్సర కాలం దాటినంక ఇప్పుడు ఏదు వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం చాలా దుర్మార్గం కావున నెక్స్ట్ రెండో విడతలోనైనా మిగతా 13 వేల రూపాయలు ఒకేసారి రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని అదేవిధంగా రైతులందరికీ షరతులు లేకుండా పాత రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలి వ్యవసాయానికి విత్తనాలు ఎరువులు మందులు ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి రైతుల కష్టాల్ని అర్థం చేసుకొని అన్ని విధాలుగా రైతాంగాన్ని కాపాడాలి.

అదేవిధంగా ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఇల్లు లేని నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి పక్కా ప్రభుత్వ గృహాలు నిర్మించాలి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్పంచులు వార్డ్ మెంబర్లు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు గత కొంతకాలంగా చేసినటువంటి పనులకు బిల్లులు వెంటనే మంజూరు చేయాలి అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించాలి పై కోరినటువంటి ఇవన్నీ కూడా అమలు చేసినప్పుడే ప్రభుత్వం ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా పనిచేస్తుందని నమ్మడం జరుగుతుంది లేనిపక్షం లో అఖిలభారత రైతుకుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ గారి తో మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో సందీప్ తో పాటు మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శిలాఫలకంపై ఉన్న చిత్రాలు ధ్వంసం




పామిడి, మేజర్ న్యూస్: మండల లోని ఎద్దులపల్లి గ్రామంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం శిలాఫలకంపై ఉన్న ప్రజాప్ర తినిధుల ఫోటోలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మౌలిక సదుపా యాల్లో భాగంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిం చిన సీసీ రోడ్డును ఈ ఏడాది జనవరి 30న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఆ శిలాఫలకంపై ఉన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మాజీ ముఖ్యమం త్రి ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఫోటోలు ఉండడం తో ఆ ఫోటోలను చెరిపేందుకు ప్రయత్నించగా ఫోటోలు అందవికార మయ్యాయి. ఈ ఘటనపై ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

## రక్తదానంపై అవగాహన ఉండాలి



పామిడి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఎంతో అవసరమని ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. మండలంలోని పీ కొండాపురం గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇం డియన్ రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా 23 మంది రక్తదానం చేశారు. రక్తదానం వల్ల కలిగే లాభాలను ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వైద్యులు నిఖిల్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు కే రఘువీర్, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివా సులు, కోశాధికారి షేక్షావలి, ఉప కార్యదర్శి ముండే షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.





## అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

పామిడి, మేజర్ న్యూస్ : పీ కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ బొల్లు శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. చైర్మన్ గా బొల్లు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లుగా వద్దే పద్మావతి, నల్లఖాదర్ బాషా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వంకరాజుకాలువలో రైతు చిన్న చౌడప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంజూరు అయిన రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును మృ తుని భార్య సరోజమ్మకు అందజేశారు. సహకార బ్యాంకు తరపున రైతుల ఆర్థికాభి వృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చైర్మన్ బొల్లు శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గోప్పీరా, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకు మార్, నల్లబోతుల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కాయల మహేష్, టీడీపీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయక్, పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాముయాదవ్, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

### మౌర్య లాడ్జిలో వ్యభిచారం..

## నలుగురిని అదుపులోకి - కేసు.నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఆజాద్ నగర్ లో మౌర్య లాడ్జిలో సుదర్శన్, హర్షవర్ధన్, ఇద్దరు మహిళ ల తో, వ్యభిచారం చేస్తున్నారన్న సమాచారంతో నాలుగో పట్టణ సిఐ జగదీష్ లాడ్జి వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు పర్యటనలో భాగంగా స్పీడ్ బ్రేకర్ల సమస్య పరిష్కారం

### పాల్గొన్న జేసీ అభిమానులు - టిడిపి నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : గత సోమవారం సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా లాలె ప్ప కాలనీలో టిడిపి నాయకులు మరియు జేసీ అభిమానులు పర్యటించినప్పుడు ఆ కాలనీలో కొద్దిమంది స్పీడ్ బ్రేకర్ల సమస్య ఉందని ఎదురెదురు సందులో ఉన్న పిల్లలు వచ్చినప్పుడు వెహికల్స్ నుంచి మోటార్ వాహనాల నుండి సమస్యలు ఎదురవుతున్నాయని, యాక్సిడెంట్లు అవుతున్నాయని కాబట్టి ఆ కాలనీలో మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరగా, తక్షణమే స్పందించిన జేసీ అభిమాని విశ్వం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లను వేయించడం జరిగినది. దీనిపట్ల కాలనీవాసులు శ్రీధర్, కిషోర్, గురు, విజయ్, నాగేంద్ర, కుండా లక్ష్మి నారాయణ, మధు, శివ హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో సార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా సమస్య తీరలేదని, సమస్యను చెప్పిన వారంలోపే తీర్చిన జేసీ అభిమానులకు, టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆ కాలనీలో ఉన్న కాలువను శుభ్రం చేసి, చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, రామచంద్ర, సుభాన్, గుండా నారాయణ స్వామి, వెంకటస్వామి, గన్నే రమేష్, పోలా రామాంజినేయులు, క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి, పూల తోట రవి, రహమతుల్లా, చాంద్ బాషా, తిరుమలేష్, శివ, చందు, కరీం, మేకల రామాంజి, రమణ, లల్లూ, గిల్లి పాల్గొన్నారు.



## గంగవరం సబ్ స్టేషన్ వద్ద రైతులు ధర్నా

### విద్యుత్ హెచ్చుతగ్గులకు మోటర్లు కాలిపోతున్నాయి

### సమస్యలు తీర్చాలి - కోనాపురం శిర్సి, గంగవరం రైతులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చుతగ్గుల కారణంగా మోటర్లు కాలు పోతున్నాయని పంటలకు నీరు పెట్టలేకపోతున్నామని రైతులు సబ్ స్టేషన్ నందు ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గంగవరం సబ్స్టేషన్ పరిధిలో కళ్యాణదుర్గం మండల బోరంపల్లికి, విద్యుత్ సప్లై చేయటం వల్ల విద్యుత్ వినియోగం పెరిగి మాకు విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా మోటర్లు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయని, కావున అధికారులు స్పందించి మాకు విద్యుత్తు అంతరాయం లేకుండా హెచ్చు తగ్గులు లేకుండా విద్యుత్ సప్లై చేయాలని ఆందోళన చేపట్టమని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ గంగాధర్ గుప్తా వివరణ అడగగా గంగవరం పరిధిలో ఎప్పటినుంచో బోరంపల్లికి విద్యుత్ సప్లై ఉందని ఇప్పుడు ఈ సబ్ స్టేషన్ లో కొత్తగా రైతులు తోటలకు కరెంటు తీసుకోవడం వల్ల విద్యుత్ వినియోగం పెరిగిందని అందువల్ల హెచ్చుతగ్గులవుతుందని ఈ విషయం పై అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## గుత్తి డివిజన్ అధ్యక్షుడుగా సురేష్ యాదవ్



గుత్తి, మేజర్ న్యూస్ : ఏపిఎస్పీడీసిఎల్ గుత్తి డివిజన్ అధ్యక్షుడుగా సురేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, జిల్లా కన్వీనర్ వేంకట్ నాయక్ ఆధ్వర్యంలో గుత్తి డివిజన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా సురేష్ యాదవ్, జనరల్ సెక్రటరీగా నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ గా భాస్కర్ నాయక్, శరత్, ట్రెజరర్ గా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఖాదర్ బాషా, సహాయ కార్యదర్శులు గా శంకర్, సంతోష్, ధనుంజయ్య, పరుశురాం నాయక్, కార్యవర్గ సభ్యులు గా రామాంజినేయులు, మహేష్, సలీం, హరిగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు సురేష్ యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్షుడుగా బాధ్యత ఇచ్చిన అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా డివిజన్ పరిధిలో కార్మికులకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## శిల్పారామానికి సాంస్కృతిక పూర్వవైభవం

### కళలను ప్రోత్సహిస్తున్న ఏవో శివ ప్రసాద్ రెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలోని నేషనల్ పార్క్ లో కొలువైన శిల్పారామంలో గత సాంస్కృతిక పూర్వవైభవం సంతరించుకుంటుంది. ఆదివారం సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు హట్టహాసంగా సాగాయి. శక్తి శారీ బ్యాగ్స్ సహకారం ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ దుగ్రా డాన్స్ అకాడమీ వారిచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరిగాయి. ఈ కార్యక్రమంలో దుగ్రా డాన్స్ బృందం ఎస్. లాస్య, ఎస్ సంజన, టీ,వైష్ణవి, అమృత, షణ్ముఖ ప్రియా , అనుప్రియ, రేఖా, హరిణి తదితర కళాకారుల బృందం పాల్గొన్నారు.

## వరుణ దేవుడు, కాటమయ్యకు ప్రత్యేక పూజలు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి దైవాలమడుగు గ్రామం నందు గ్రామ ప్రజలు ఆదివారం వానదేవుడు, కాటమయ్యనకు వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వానాకాలంలో వర్షాలు బాగా కురవాలని పొలాలు పచ్చని పైర్లతో కలకలలాడాలని పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కాటమయ్య నకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ప్రజలు త్రాగడానికి నీరు లేక ఎంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలిపేలా పులగం అన్నం, కారంతో భోజనాలు చేసి వాన దేవుణ్ణి ప్రార్థించారు. వర్షాలు కురవకపోతే ఆనవాయితీలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వరుణ దేవుని కృపాకటాక్షములు ఉండేలా, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటామని ఆ గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## జీడిపల్లి రిజర్వాయర్ నిండింది

### రిజర్వాయర్ దగ్గరికి ప్రజలు పోవద్దు..

### తహశీల్దార్ అనిల్ కుమార్






బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జీడిపల్లి గ్రామ సమీపంలో ఉన్న జీడిపల్లి రిజర్వాయర్ పూర్తిగా నిండు నందు వలన ప్రజలు రిజర్వాయర్ చూడడానికి గాని, ఈత కొట్టడానికి గాని వెళ్లకూడదని, అలాగే ప్రజలు, వాహనదారులు, మరువు దగ్గర నిలబడడం గాని, ఉండడం గాని చేయవద్దని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు.

## పరాకాష్టకు చేరిన పరిశ్రమల శాఖ అధికారి వేధింపులు..

ఈ చండశాసనుడు వ్యవహార శైలి వల్ల ఏం జరిగింది. అనంతపురంలో ఆ అవుట్సోర్సింగ్ సిబ్బంది ఎందుకు అఘాయిత్యానికి ఒడికట్టాడు. పూర్తి ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.




# నేను మారను.. మిమ్మల్ని వదలను..!

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరే షన్ అధికారిగా ఇటీవలే సత్యసాయి జిల్లాకు పనిష్మెంట్‌పై వచ్చిన ఆ అధికారి ఇటు అనంత పురం జిల్లాకు కూడా ఇన్చార్జిగా వ్యవహరి స్తున్నారు. కూటమి ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తీసుకు రావలసిన పరిశ్రమల శాఖలో పనిచేస్తున్న ఆ అధికారి సొంత శాఖలోని ఉద్యో గులను, సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూసుకోవాల్సింది పోయి.. వారి పట్ల మోనార్క్‌గా వ్యవహరిస్తూ కర్కషంగా ప్రవర్తిస్తుండడంతో తీవ్ర మానసిక వేదనకు ఒత్తిడికి గురవుతున్నట్లు వారు వాపోతున్నారు. కార్యాలయ పనివేళలు ముగిస నా.. పనిచేయాల్సిందే అంటూ హుకుం జారీ చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని ఏపీఐఐసీ కార్యాలయ సిబ్బంది రాత్రి 8 గంటలైనా కార్యాలయాల్లోనే ఉండాల్సి వస్తోంది.




### నేను మారను.. మిమ్మల్ని వదలను..

ఈ అధికారి వేధింపులు పరాకాష్టకు చేరడంతో సత్యసాయి జిల్లాలోని పెనుగొండ కియా సమీపం లో ఉన్న ఏపీఐఐసీ కార్యాల యంలో కొందరు ఉద్యోగులు కన్నీటి పర్యంతమ య్యారు. ఇక అనంతపురం జిల్లాలో పదేళ్లుగా పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది తనకు టిఫిన్ చేసేందుకు కూడా పంపడం లేదని అఘాయిత్యా నికి పాల్పడ్డాడు. ఈయన వ్యవహారాలన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అయినప్పటికీ... ఈ అధికారి నేను మారను.. మిమ్మల్ని వదలను అంటూ సొంత శాఖలోని ఉద్యోగ అవుట్సోర్సింగ్ సిబ్బందిపై రుస రుసలాడు తున్నారు. నా సమయం వచ్చినప్పుడు మీ భరతం పడతానని హెచ్చరించారు. అసలు ఆయన అధికారా.. లేక కార్యాలయ ఉద్యోగ సిబ్బందిపై వ్యక్తిగత కక్ష పెంచుకున్న వ్యక్తా..? అర్థం కావడం లేదు. ఇప్పటికైనా గుంటూరు కేంద్ర కార్యాలయం కల్పించుకోకపోతే పరిస్థితి మరింత దుర్భరం అయ్యే ప్రమాదము లేకపోలేదు.

### రాజీనామాలు చేసే యోచనలో పలువురు సిబ్బంది.. గుంటూరు కేంద్ర కార్యాలయం కల్పించుకుంటుందా..?

- కార్యాలయ పని వేళలు ముగిసిన పనిచేయాల్సిందే అంటూ హుకుం...
- తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న చండశాసనుడు...
- రాజీనామాలు చేసే యోచనలో పలువురు సిబ్బంది...
- గుంటూరు కేంద్ర కార్యాలయం కల్పించుకోకపోతే పరిస్థితి మరింత దుర్భరం..

శ్రీ సత్యసాయి జిల్లా ఏపీఐఐసీ అధికారి, అనంత పురం జిల్లా ఏపీఐఐసీ ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్న ఈ అధికారి తీరు పట్ల ఇప్పటికే విసిగి వేశారి పోయిన కొందరు అవుట్సోర్సింగ్ సిబ్బంది తమ విధులకు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది. గుంటూరు కేంద్ర కార్యాలయం కల్పిం చుకోకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేసి, ఈ అధికారి వ్యవహారాన్ని ఎండగట్టే యోచనలో ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.





## లోక కళ్యాణార్థమే సవిత్ర వ్రత దీక్ష మాలాధారణ... వ్రత దీక్షాశయం

**మహా గురువు అర్క రిషి మహనీయులు**

**బూదగవి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో సవిత్ర వ్రత దీక్షా విరమణ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** లోక కళ్యాణార్థం, ఆధ్యాత్మిక, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా శ్రీ సూర్య భగవానుని దివ్యానుభూతి తో మన అంతః ప్రకృతితో పాటు బాహ్య ప్రకృతిని కూడా మహా అద్భుతముగా తీర్చిదిద్దుకొని, భావితరాలకు వీటి ఫలములు అందించుటయే వ్రత దీక్ష మాల ధారణ వ్రత దీక్షాశయం అని మహాగురువు అర్క రిషి మహనీయులు ఉద్బోధించారు. మండలంలోని బూదగవి సూర్య భగవానుని ఆలయ సన్నిధిలో ఆదివారం రిషి మాలాధారులు దీక్షను భక్తిశ్రద్ధలతో విరమించి, సూర్యనారాయణ స్వామికి ఇరుముడి సమర్పించారు. దక్షిణాయనం ఆషాడ బహుళ షష్టి నుంచి మొదలుకొని షోడశరాత్రులు ( 16 రాత్రులు) పూర్తిచేసి 17వ రోజు ఉదయం అనుష్టానం అనంతరం దీక్ష విరమణ చేసినట్లు మహా గురువు అర్క రిషి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు నుంచి సుమారు 150 మంది నియమనిష్ఠలతో సవిత్ర వ్రత దీక్ష పూర్తి చేసినట్లు మహా గురువు తెలిపారు. ఉత్తరాయణం 2026 జనవరి 9వ తేదీ నుంచి జనవరి24 తేదీ వరకు దీక్షాధారణ కు అవకాశముందని, యావన్మంది లోక కళ్యాణార్థం సవిత్ర వ్రత దీక్ష ( రిషి మాల ధారణ ) స్వీకరించి, దీక్ష ద్వారా అమృత ఫలాలు పొందుదామని మహా గురువు అర్క రిషి పిలుపునిచ్చారు. బూదగవి సూర్య దేవాలయ కమిటీ అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి ఆదేశాల మేరకు ప్రతినిధులు మహేంద్ర, చిత్రగుడి సుధాకర్ మాలదారులకు అన్నదాన సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొన్నారు.

## నేటి తెలుగు దినపత్రిక సూర్య ఎఫెక్ట్

### ఎట్టకేలకు బాధితుల పక్షాన.. కళ్యాణదుర్గం రూరల్ సీఐ వంశీ

అనంతపురం, మేజర్ న్యూస్ : ఇంటి వద్ద చిన్న కసుపు పంచాయతీ తారస్థాయికి చేరింది. చెత్త విషయంలో కొండాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ సుధారాణిలపై జూలై 13 న,ఎదురింటి వారు తీవ్రస్థాయిలో ఘర్షణ. కళ్యాణ్ దుర్గం రూరల్ పిఎస్ లో ఫిర్యాదు. రూరల్ సీఐ వంశీ వీరి, ఫిర్యాదును పట్టించుకోకుండా, ఆపోజిట్ వారి ఫిర్యాదు 19వ తేదీ తీసుకుని బాధితులపై కేసు నమోదు.బాధితుల న్యాయపోరాటం. జిల్లా ఎస్పీకి ఫిర్యాదు. జిల్లా ఎస్పీ కళ్యాణదుర్గం కి ఫిర్యాదును బదిలీ చేసినప్పటికీ, వారం రోజులు నాన్చి ఆగస్టు రెండో తేదీ, బాధితుల పక్షాన ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి తమకు న్యాయం చేయడంపై బాధితులు సుధారాణి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఇప్పటికైనా విచారణ చేసి ప్రత్యర్థులపై కేసు నమోదు చేయడం హర్షనీయమని రూరల్ సీఐ వంశీకి అభినందనలు తెలియజేశారు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పంటల భీమా ప్రీమియం చెల్లింపు గడువు పొడిగింపు

### – జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఖరీఫ్ 2025 సీజన్ లో గాను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ పంటల బీమా రెండు పథకాలకు సంబంధించి రైతులు ప్రీమియం చెల్లింపు గడువును పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జూలై 31వ లోపు రెండు పథకాలకు గడువు ప్రభుత్వం విధించిందని, అయితే జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పేద పంటల సాగుకు సమయం ఇంకా ఉన్నందున రైతుల బీమా ప్రీమియం చెల్లింపు గడువును పొడిగించాలని రాష్ట్ర వ్యవసాయ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీమా ప్రియమైన చెల్లింపు గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. బ్యాంకుల్లో పంట రుణం తీసుకోని రైతులకు ఈనెల 14 తేదీ లోపు బీమా ప్రీమియం చెల్లించేందుకు గడువు పెంచిందని, రుణం తీసుకున్న రైతులకు ఈనెల 30 వరకు ప్రీమియం చెల్లింపు కు గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. బీమా ప్రీమియం చెల్లించిన రైతులకే ప్రకృతి వైపరీత్యాల వలన పంటల నష్టపోయినప్పుడు ఆర్థిక సహాయం అందుతుందని ఆమె తెలిపారు. బీమా ప్రీమియం చెల్లింపు గడువును పొడిగించడంతో జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్: గుత్తి మండల పరిధిలోని తొండపాడు రంగనాథ స్వామి ఆలయ సన్నిధిలో జరిగిన వివాహ వేడుకలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. అనంతరంనూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్యం మత్తులో వీఆర్వోల వీరంగం



రోళ్ల, మేజర్ న్యూస్: మద్యం మత్తులో ఇద్దరు వీఆర్వోలు వీరంగం సృష్టించిన సంఘటన రొల్ల మండల పరిధిలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న టోల్గేట్ వద్ద చోటు చేసుకుంది. మండలానికి చెందిన కాకి, గుడ్డి గురికి పంచాయతీల్లో పనిచేస్తున్న నాగరాజు, రంగనాథ్ అనే ఇద్దరు వీఆర్వోలు మాజీ ఎంపీపీ కిష్టప్ప పై మద్యం మత్తులో అసభ్య పదజాలతో దూషించారు. గురువారం సాయంత్రం రోళ్ల టోల్ ప్లాజా వద్ద ఇద్దరు వీఆర్వోలు మాజీ ఎంపీపీ కిష్టప్ప అక్కడే ఉండడంతో అతనిపై అసభ్య పదజాలతో దూషిస్తూ, తాగిన మైకంలో తాము ప్రభుత్వాధికారులమన్న విషయాన్ని మరిచిపోయి ఇష్టానుసారంగా మాజీ ఎంపీపీని దూషించడంపై ప్రజలు విఆర్ఓ లపై మండిపడ్డారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్) మండల కేంద్రం నందు ఆదివారం నిరుపేదలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఉద్దేశించి. ధర్మవరం స్పందన ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా ఆదివారం సుమారు 234 మంది వివిధ కారణాలతో వచ్చిన రోగులకు డాక్టర్ పూర్ణచంద్ర ,డాక్టర్ మహమ్మద్ గౌస్‌లు రోగులను పరిశీలించి వారికి తగిన మందులను ఉచితంగా అందించారు. అంతేకాకుండా ఆపరేషన్ అవసరమైన వారికి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇంతటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన స్పందన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టి ఎం బషీర్ మరియు డాక్టర్ సోనియా లకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన ఆసుపత్రి మేనేజర్ బాబా , దిల్ దార్ లు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం నిండు గర్భిణీ మృతి

# ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

**– ఆసుపత్రి అద్దాలను పగలగొట్టిన బంధువులు – ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం**

**– పేరు మార్చి ఆసుపత్రిని నిర్వహిస్తున్న వైనం – అనుమతులు ఉన్నాయా అనేది ప్రశ్నార్థకం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ కృప ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కరాయసముద్రం మండలంలోని చేదుల్ల గ్రామానికి చెందిన రాధిక అనే ఐదు నెలల గర్భిణీ కి అబార్షన్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుని ఆమెకు తీవ్రమైన రక్తస్రావం జరిగి మృతి చెందినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన ఓ ఆశా కార్యకర్త సూచనతో నగరంలోని శ్రీ కృప ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జనరల్ సర్జరీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమణ నాయక్ ఆమెకు శస్త్ర చికిత్స అవసరమని దీంతో ఆదివారం ఉదయం శస్త్ర చికిత్స చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా శస్త్ర చికిత్స చేసే సమయంలో నిర్లక్ష్యంగా వైద్యం అందించడంతో ఆమె తిరిగి రక్తస్రావంతో మృతి చెందింది. ప్రస్తుతం శ్రీ కృప ఆసుపత్రిగా చలామణి అవుతున్న ఈ ఆసుపత్రి గతంలో లావణ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా కొనసాగింది. ఆ సమయంలో ఓ మహిళకు ఆపరేషన్ వికటించి ఆమెకు తీవ్ర అనారోగ్యం కారణంతో అనేక ఇబ్బందులు పడింది. ఈ నేపథ్యంలో వారి బంధువులు ఆందోళన చేసి కలెక్టరేట్ ఫిర్యాదు చేయగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆసుపత్రిని సీజ్ చేశారు. అయితే ప్రస్తుతం ఈ ఆసుపత్రి ఎవరి అనుమతితో కొనసాగుతోందనేది అనుమానంగా మారింది. అసలు అనుమతులే లేవనే ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కనీసం అనుమతులు లేకుండా ఎలా భారీ ఎత్తున శస్త్ర చికిత్స చేసేందుకు చర్యలు చేపట్టారు అనేది ప్రస్తుతం పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వ్యవహారంపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తున్న తిరిగి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు.

### దుప్పటి పంచాయతీ చేశారా..

ఆయా శాఖల అధికారులు, పోలీసులు అంత ఈ అంశానికి సంబంధించి దుప్పటి పంచాయతీ చేశారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా గర్భిణీ మృతికి సంబంధించి 20 లక్షలు చెల్లిస్తానని సదరు వైద్యుడు తెలియజేయడంతో మృతదేహాన్ని వారు తమ గ్రామానికి తీసుకెళ్లారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భారీ ఎత్తున అనేక అంశాలు చోటు చేసుకున్న నేపథ్యంలో సంబంధిత వైద్యులు ఆసుపత్రి పై సుమోటోగా కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## అక్రమ అడ్మిషన్లు చేసేది ఆఫీసులోని ఉద్యోగులే...

# దళారుల ముద్ర.. దళిత సంఘాలకా?

- గత ఏడాది ప్రవేశ పరిక్ష మెరిట్ లిస్ట్ జాబితాలో మార్కులు,ర్యాంకుల తారుమారే ఉదాహరణ
- ఆఫీసులోని ఉద్యోగులు సీట్లు అమ్ముకుని వ్యాపారాలు చేసుకుంటే చర్యలుండవా ?
- ఈ ఏడాది కూడా ఆఫీసు బయట విద్యార్థుల తల్లితండ్రులతో ఓ ఉద్యోగి సీట్ల బేరసారాలు
- అంబేద్కర్ గురుకుల పాఠశాలల డిసివో కార్యాలయంలోని సిసి కెమెరాలే సాక్ష్యాలు
- నూతన అడ్మిషన్లపై పాఠశాలలకు వెళ్లి విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి..



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు బ్రాగ్ సెట్ ప్రవేశపరీక్షలో వచ్చిన మెరిట్ మార్కులు, ర్యాంకు ఆధారంగానే విద్యార్థులు ఎంపిక జరుగుతుందని... ఎవరూ మధ్యవర్తులు,దళారులను నమ్మి మోసపోవద్దని ఆ శాఖ జిల్లా సమన్వయ అధికారులు ప్రతి ఏడాది పత్రిక ప్రకటనల ద్వారా విద్యార్థుల తల్లితండ్రులకు తెలియజేస్తున్నారు. మరి డిసివో కార్యాలయంలో కొందరు ఉద్యోగులే... ఆఫీసు బయటకు వచ్చి నేరుగా తల్లితండ్రులతో బేరసారాలాడి... రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకు అడ్మిషన్లు అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇవన్ని కూడా డిసివో కార్యాలయం లోపల, బయట సిసి కెమెరాలే సాక్ష్యాధారాలు.అడ్మిషన్లలో వ్యాపారం చేసుకుంటున్న ఆఫీసులో ఉద్యోగులను ఏమని పిలుస్తారో, ఏమి చర్యలు తీసుకుంటారో ఆ శాఖ జిల్లా అధికారులే సమాధానమివ్వాలి. గత ఏడాది కూడా ఉమ్మడి అనంతపురము జిల్లాలోని మిగులు సీట్ల అడ్మిషన్లలో ప్రవేశ పరీక్షలో విద్యార్థుల మెరిట్ మార్కులు, ర్యాంకులు జాబితాలే తప్పులు తడకలుగా రూపొందించి.. తక్కువ మార్కులు, ర్యాంకులు వచ్చిన విద్యార్థుల పేర్లను మెరిట్ జాబితాలో చేర్చి.. ఇష్టారాజ్యాంగా సీట్ల కేటాయించి పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీసింది. దీనిపై ఆధారాలతో సహా గత ఏడాది సూర్య దినపత్రిక వచ్చిన కథనంతో దళిత సంఘాల ఉద్యమాలు పెద్ద ఎత్తున చేయడంతో గత ఏడాది డిసివోను ఉన్న ఫలంగా రాష్ట్ర కార్యాలయానికి బదిలీ చేయడం తెలిసిందే.చివరకు కొందరూ విద్యార్థుల తల్లితండ్రులు కూడా దళిత సంఘాల నాయకుల కంటే డిసివో కార్యాలయం ఓ ఔట్ సోర్సింగ్‌తో మాట్లాడుకుంటే చాలు అడ్మిషను కచ్చితంగా దొరుకుతుందని భావన ఏర్పడింది. దీంతో ఆ ఉద్యోగి ఎప్పుడు ఆఫీసు బయటకు వస్తాడా అని విద్యార్థుల తల్లితండ్రులు డిసివో కార్యాలయం వద్దనే మధ్యాహ్నం పడిగాపులు కాస్తూ.. మధ్యాహం భోజనం సమయంలో ఆ ఉద్యోగి ఆఫీసు బయటకు వచ్చి నేరుగా విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడుకుని... సీట్లు ఒకే చేసుకుని వెళ్లిపోతున్నారు.అది కూడా సీటు వచ్చినట్లు, ఎన్ని మార్కులు వచ్చాయనేది ఎక్కడా కూడా చెప్పకూడదని..ఆ విద్యార్థుల తల్లితండ్రులకు ముందే చెప్పేస్తున్నారు. ఇలా ఆఫీసులోనే ఉద్యోగులే అడ్మిషన్లల్లో సంపాదేనే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడుతుంటే... దళిత సంఘాలు, నాయకులను మాత్రం దళారులు అనే ముద్ర వేసేలా పత్రిక ప్రకటనలు ఉన్నాయనే అభ్యంతరాలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి.అక్రమాలకు కారణమవుతున్న డిసివో కార్యాలయంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉద్యోగులను పాఠశాలలకు పంపించి, అడ్మిషన్ల పక్రియను పారదర్శకంగా మెరిట్, ర్యాంకు ఆధారంగా అర్హులైన విద్యార్థులకే సీట్లు కేటాయిస్తే ఎక్కడ వివాదాలకు, అక్రమాలకు తావివ్వకుండా పకడ్బందీగా చేపట్టాల్సిన బాధ్యత డిసివోపై ఉంది.

## ఒక విద్యార్థికి.. ఒక మొక్క బాధ్యత

### – ఉపాధ్యాయుడు ఎం చలపతి



రొద్దం, మేజర్ న్యూస్ : మొక్కలు నాటడం వలన అవి తిరిగి పెద్దగా అయిన తర్వాత ఆక్సిజన్ అందించి మనుషులకు ప్రాణవాయువుగా నిలుస్తుంది. అంతేకాకుండా చెట్లు ఎక్కువగా ఉంటే మేఘాలు ఆ చెట్లకు ఆకర్షించటం వలన విస్తారంగా వర్షాలు కురవడానికి అవకాశం ఉంది. పూర్వకాలంలో రాజులు రోడ్డుకి ఇరువైపుల చెట్లు నాటించేవారు వాటి వలన పాదచారులు నీడలో సేద్య తీర్చుకోవడమే కాకుండా వాటి నుండి వచ్చే పండ్లను భుజించేవారు. ఈ చెట్ల వలన మనుషులకే కాదు పక్షులకు అనేక జీవరాసులకు ఉపయోగపడుతుందని రొద్దం మండలంలోని గోని మేకల పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎం చలపతి మేజర్ న్యూస్ కు తెలిపారు. ఆయన ప్రస్తుతం పరిగి మండలంలో శిగి పల్లిలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. (2013 – 14) విద్యా సంవత్సరంలో మడకశిర తాలూకా రొళ్ళ మండలం వెంకటంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒక విద్యార్థికి ఒక మొక్క బాధ్యత కార్యక్రమం, ఇప్పుడు ఆ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. ఈ కార్యక్రమాన్ని అప్పుడు పనిచేస్తున్న ఎం చలపతి ఉపాధ్యాయుడి ఘనత కు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఆ ఉపాధ్యాయుడు ఎక్కడ పని చేసిన, తీపి జ్ఞాపకంగా మొక్కలు నాటి వాటి బాగోగులు విద్యార్థులకు అప్పగిస్తూ ప్రతి ఒక్కరూ ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటి వాటిని సంరక్షణ చేపట్టాలని, కాలుష్యాన్ని తగ్గించి జీవితకాల పరిమితిని పెంచుకుందాం అని సూచించేవారు. విద్యతో పాటు చెట్లు వాటి ఉపయోగాలు గురించి పాఠశాలలో బోధించడం ద్వారా పిల్లలు వారి రాబోయే తరాల కోసం చెట్లు పెంపకం చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పదవీ విరమణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ నందు, ఈడీ శివరంగ ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా హిందూపురం టిడిపి నాయకులు మోద శివకుమార్ ఘనంగా దుశ్యాలవా పూలమాలతో సత్కరించారు. అనంతరం హిందూపురం నందు అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆయన వంతుగా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడుతూ ఈడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, మంజు, నరసింహమూర్తి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ స్ఫూర్తితో 30మంది యువకుల రక్తదానం

### – రక్తదానం చేసిన యువతను అభినందించిన మున్సిపల్ చైర్మన్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నందు యువత రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా మారుద్దాం అనే నినాదంతో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 30మంది రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ డిఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పాల్గొని రక్తదానం చేసిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఏండిఏస్ ఇందాద్, అరుణాచల్ రెడ్డి, 7వ వార్డ్ మహబూబ్ బాషా, అక్బర్, బండ్లపల్లి హసీబ్, సాదిక్, జాఫర్ , రెహ్మాన్, జబీ, వసీం, అఖిబ్, ఫైజాన్, హర్షద్, షఫీ, అబ్దుల్లా, నౌషాద్, జియా, ఆసిఫ్, సుహేబ్, నూరు మొహమ్మద్, యాసీన్, షామీర్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి వాటర్ వర్కర్స్ పోరాటం విజయవంతం

### ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ సమావేశం యూనియన్ కార్యదర్శి రాజు అధ్యక్షతన కోట్నూరు పంప్ హౌస్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎనిమిది నెలల జీతాలలో ఆరు నెలల జీతాలు పడినందుకు అందుకు సహకరించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వారి వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్యతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు. కార్మికులకు రెగ్యులర్గా జీతాలు అందించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ చెల్లించాలని, కార్మికులను ఆప్కాస్ నందు చేర్చి నెల నెల రెగ్యులర్గా జీతాలు అందించాలని, కోట్నూరు పంప్ హౌస్ కి రోడ్డు సౌకర్యం కల్పించాలని, గొల్లపల్లి పంప్ హౌస్ నందు లైటింగ్స్ ఏర్పాటు చేయాలని పలు సమస్యలను సమావేశంలో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హిందూపురం తాలూకా కార్యదర్శి మారుతీ రెడ్డి, గొల్లపల్లి వాటర్ వర్కర్ యూనియన్ కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరి, ఉమేష్, మంజునాథ్, సహాయ కార్యదర్శులు తబ్జిల్, అభిషేక్, బాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి జనసేన పార్టీని తాకట్టు పెట్టిన పవన్

### – బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ వ్యాఖ్య



అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని హలుకూరు పరిధిలో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ విభాగపు వైకాపా ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికిరాష్ట్ర వైకాపా ఆర్గనైజేషన్ యాక్టివిటీ కార్యదర్శి, పిఏసి సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, రొల్ల జడ్పిటిసి అనంతరాజు, మండల కన్వీనర్లు త్రిలోక్నాథ్, నరసింహారెడ్డి తదితరులు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీ గ్రామస్థాయిలో చంద్రబాబు కుటుంబం ప్రభుత్వం చేస్తున్న మోసాలను బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఆమె కార్యకర్తలకు సూచించారు. గత వైకాపా ప్రభుత్వంలో 53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద డబ్బులు పంపిణీ చేస్తే, నేడు కూటమి ప్రభుత్వం 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ కింద నిధులు విడుదల చేశారని దాదాపు 6 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ లో మొండి చేయి చూపారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీ కి వత్తాసు పలుకుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను కేసులతో వేధిస్తున్నారని ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ సామ్రాట్ గా ప్రజల్లో మన్ననలనుపొందారని చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి నేడు సూపర్ సిక్స్ పథకాలను కూడా సక్రమంగా అమలు చేయకుండా అర్హులైనటువంటి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ప్రశ్నించే పార్టీ స్థాపిస్తానని చెప్పిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తక్షణమే చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలలో ప్రజలకు అన్యాయం జరుగుతున్న కూడా టిడిపి కి తాకట్టు పెట్టి ప్రశ్నించడం మరిచారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వజ్ర భాస్కర్ రెడ్డి, సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తదితరులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రజల కోసం పని చేశారని, రాబోవు రోజుల్లో పార్టీ నాయకులు కార్యకర్తల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామస్థాయిలో కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని వారు పేర్కొన్నారు. జగన్ కోసం వైకాపా కార్యకర్తలు, జగనన్న సైనికులు ప్రతి గ్రామంలోనూ పనిచేసి పార్టీ బలోపేతమే తమ ముందున్న కర్తవ్యం గా పనిచేసి జగన్మోహన్ రెడ్డికి మరోసారి అధికారం చేజిక్కేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని మడకశిర నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా ఎంపిక చేసుకొని గ్రామ స్థాయి నుండి కమిటీలను ఏర్పాటు చేసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమంలో ద్వారా ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఆలదపల్లి గ్రామం విశ్రాంత ఉపాధ్యాయుడు విష్ణుమూర్తి మరియు తనయుడు మనోహర్ హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ సమక్షంలో వైకాపా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హలుకూరు గ్రామం నందు స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ లు కృష్ణమూర్తి, రంజిత్ కుమార్, వీరకేత్ గౌడ్, ఎంపీపీ కవిత రంగి గౌడ్, ఎంపీటీసీ లు నాగభూషణం, నారాయణ గౌడ, హనుమంతరాయ, చంద్రశేఖర్, బీడీ నర్సింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు శివన్న, ఏ నారాయణప్ప, నాగరాజు తిప్పయ్య రామ్మూర్తి, పాల్గొన్నారు.

## పరిటాల సునీతమ్మ షూరిటీ ఇస్తే మోసం గ్యారెంటీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నియోజకవర్గంలో ఎవరికైనా గ్యారెంటీ ఇస్తే మోసం గ్యారెంటీ అని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అంటున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం లో ఇటీవల నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు పరిటాల సునీతమ్మ బాధితులు పెద్ద ఎత్తున హాజరయ్యారనీ, దీనిని జీర్ణించుకోలేక తనపై ఆరోపణలు చేసిందన్నారు. హంద్రినీవా కాలవకు కాంక్రీట్ పనులతో రాప్తాడు నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలు బిడు భూములుగా మారనున్నాయని, పరిటాల రవి ఫ్యాక్షన్తో ప్రత్యర్థులను చంపితే.... పరిటాల సునీతమ్మ తడిగుడ్డ అవసరం లేకుండా గొంతులు కోస్తుందని విమర్శించారు. నన్ను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సునీతమ్మ చెబుతోందని, నన్ను జైలు పంపాలంటే నీకు రూలింగ్ ఉండాలేమో... నాకు ఎలాంటి రూలింగ్ అవసరం లేదనీ అన్నారు.

## బంగారు గొలుసు చోరీ

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని దిగువచ్చంపల్లి గ్రామానికి చెందిన రాధమ్మ శనివారం రాత్రి ఇంటి వద్ద నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును చోరీ చేసుకుని పరారయ్యారు. ఆమెకు మెలుకువ వచ్చి లేచే సమయానికి దుండగులు బంగారు గొలుసుతో పరారయ్యారని బాధితురాలు రాధమ్మ తెలిపారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### భవన నిర్మాణ సంక్షేమ బోర్డును

# పునరుద్ధరించాలని పోస్టుకార్డు ఉద్యమం..

### – ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం జిల్లా వ్యాప్తంగా కార్మికుల ద్వారా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు పోస్టు కార్డుల ద్వారా సమస్యను తీసుకెళ్తున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్రెడ్డి భవన్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు రాసిన పోస్టుకార్డులను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వి.రామకృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జివో నెం. 1214 ప్రవేశపెట్టి సంక్షేమ బోర్డులో ఉన్న రూ.1200 కోట్లు ప్రభుత్వం అవసరాలకు మళ్లించి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. 2024 ఎన్నికల ముందు కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి.. పెండింగ్లో ఉన్న క్లైములను పరిష్కరిస్తామని నిధులు మంజూరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పటికి కూటమి పాలన 13 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించకుండా విస్మరించిందని, వెంటనే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మన్న, ఉపాధ్యక్షులు వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ మంచి నీటి బోరుబావికి మరమ్మతులు



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ పంచాయ తీలోని బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న నూతన బోరు బావులు పైపులు స్టార్టర్ ఏర్పాటు చేసి సమీప కాలనీవా సులకు మంచి ఇంటి కొరత తీర్చినట్లు సర్పంచ్ భారతి చంప్లా నాయక్ తెలిపారు. దీంతో ఆ ప్రాంత కాలనీవాసులు కృతజ్ఞతలు తెలి యజేశారు. పంచాయతీలో ఎక్కడ నీటి సమస్య ఉన్న తక్షణమే స్పందించి బోరుబావులకు మరమ్మతలు చేయించి సాగినీటి సమస్య పరిష్కారం కోసం సర్పంచ్ చేస్తున్న కృషిని పంచాయతీ సైతం హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం



కదిరి, మేజర్ న్యూస్: తల్లిపాలు బిడ్డకు స్థాపించడం వల్ల.. అమృతంలా మారి బిడ్డ ఎదుగుదలకు దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్వై జర్ మమత అన్నారు. శనివారం పట్టణంలోని స్మశానంపేటలో ఉన్న అంగన్వాడి కేంద్రం నందు కదిరి సిడిపివో రాధిక ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. సందర్భం గా సూపర్వైజర్ మమత మాట్లాడుతూ తల్లి ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపడం వల్ల, శిశువు కు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, శిశువు ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలియ జేశారు. ఆరు నెలల పాటు బిడ్డకు క్రమ తప్పక తల్లిపాలను స్థాపించాలని తద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యం పంతులుగా ఉంటారని, ఆపై పోషికాహారం బిడ్డకు తినిపించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కాన్ఫరెన్స్

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ పథకా లను శనివారం రైతుల ఖాతాలలో నగదును జమ చేయగా.. ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు అధికారుల ద్వారా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మం డల కేంద్రంలోని వ్యవ సాయ శాఖ కార్యా లయంలో తాహిల్దర్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసిం హమూర్తి, బీజేపీ మండల అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ గౌడ్, ఆదిమూ ర్తి ,జ నసేన ఉప అధ్యక్షుడు మల్లి కార్జున కూటమి నాయకులు ఈడిగ శివశంకర్ గౌడ్ ఆదిమూర్తి మహ బూబ్ బాషా, విశ్వనాథ్, పంచా యతీ కార్యదర్శి నాగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు విజయ్, హరి ప్రారంభో త్సవంలో పాల్గొన్నారు సచివాలయ సిబ్బందితో పాటు, పలువురు రైతులు తిమ్మిరెడ్డి, నవీన్, గంగాధర్, అస్వార్థ, హనుము హాజరై ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసు కున్నారు. ఈ పథకాల ద్వారా రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ లక్ష్యమని కూటమి నాయకులు తెలిపారు.

# అసాంఘిక కార్యక లాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ప్రాంతంలో అసాం ఘిక కార్యకలా పాలు, మత్తు పదా ర్థాలు సేవించే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు పోలీసులు చర్యలు చేపట్టారు. కదిరి పరిసరాలలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు డ్రోన్ సహాయంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కదిరి డిఎస్పి శివన్నా రాయణ పర్యవేక్షణలో కదిరి ప్రాంత పరిస రాలు, కుటాగుళ్ళ ,రైల్వే ప్రాంతాల లో డ్రోన్ సహాయంతో నిఘా పెట్టి బహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించిన పోలీసులు ఆదివారం కదిరి టౌన్ మహిళా పిఎస్ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల్లో నమోదు చేశారు. కదిరి ప్రాంతం లో ఎక్కడైనా కానీ అసాంఘిక కార్యక లాపాలు, గంజాయి , జూదం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి పాల్పడితే అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసు కోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుం దని డీఎస్పీ హెచ్చరిం చారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎంపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కరణం దిలీప్ కుటుంబానికి ఆదివారం హిందూ పురం పార్లమెంటు సభ్యులు బికే పార్థ సారథి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ముదిగుబ్బ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ రవీంద్ర కుమారుడు దిలీప్ తీవ్ర గాయాల పాలై బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా మంజూరైన రూ.8,64 ,764 చెక్కును ఎంపీ పార్థసారథి బాధిత కుటుంబానికి అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి చంద్రబాబు, ఎంపీపీ పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో అమలులో భాగంగా "అన్నదాత సుఖీభవ" నగదు రైతుల ఖాతా లో జమ అయిన సందర్భంగా ఆదివారం నల్లమాడ టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్ర బాబు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని కొని యాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలులో చంద్ర బాబు ఎక్కడా వెనుక అడుగు వేయలేదని అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల చేసిన సంద ర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ కూటమి ప్రభుత్వం నాయకులకు అభి నందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు, కోట్లో మంజూరెడ్డి, నితీష్ కుమార్ (సోను), వలం కిష్టయ్య, కె. శ్రీనాథ్, పాల అంజనమ్మ, శేఖర్, కృష్ణమూర్తి, మెకానిక్ సూరి, రామకృష్ణ , ఆటో భాష, బాలిరెడ్డి, ఎస్ కేశవరెడ్డి, రవీందర్ నాయక్, దామోదర్, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఎన్ పాలెంలో వెంగముని స్వామి ఆరాధన ఉత్సవాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మనాయన పాలెం లో కొలువై కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా, మహి మాన్వి తుడుగా భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ అవధూత వెంగమునిస్వామి ఆరాధన ఉత్సవాలు ఆదివారం నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా శ్రావణ శుద్ధ దశమి నాటి నుండి ప్రారంభమయ్యే అవ ధూత వెంగముని స్వామి ఆరాధన ఉత్స వాలు మూడు రోజుల పాటు గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగు తోంది. ఈ మూడు రోజులపాటు గ్రామంలో అవధూత వెంగముని స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు సమీ ప ప్రాంతాల నుండి కాక దూర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తమ కుటుంబాలతో కలిసి వచ్చి స్వామివారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకోవడం ఆనవా యితీ. ఏడాది మొదటి రోజైన ఆదివారం రాత్రి స్వామివారికి అత్యం త భక్తిశ్రద్ధలతో చందన, పుష్ప అలం కరణలు నిర్వహించడం జరుగుతుందని, రెండవ రోజు సోమ వారం సాయంత్రం ప్రత్యేక ఆరాధన, స్వామివారి పల్లకి ఊరేగింపు, మూడో రోజున మారుపూజ నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం స్వామి వారికి నిర్వహించే చందన పూజకు అవ సరమైన చందనము, సుగంధ భరిత పుష్పా లను ముదిగుబ్బకు చెందిన అవధూత వెంగముని స్వామి జీవిత చరిత్ర గ్రంథకర్త పెద్ద వెంగముని ఇంటి నుండి పాల్యంకు తరలించడం జరి గింది. మూడు రోజుల పాటు తిమ్మ నాయన పాలెంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించే ఆరాధన ఉత్సవాలకు అవస రమైన వసతులు, సౌకర్యాలు, ఉచిత అన్నదాన కార్యక్రమా లను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యు ల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.

# ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు రాంప్ర సాద్ నాయక్ పరిశీలిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య తదితర సదు పాయాల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద విద్యా ర్థులకు అన్ని సదు పాయాలు కల్పిస్తుం దని అందుకోసం విద్యార్థులు బాగా కష్టపడి చదవాల న్నారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు విద్యా బోధన అందించాలని సూచించారు.


# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాబాద్‌లోని పాత సచివాలయం సమీపంలోనీ శనివారం రాత్రి ధర్మవరం చెందిన గునిశెట్టి రాజేష్ (36) చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారు. పోలీసులు , గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడు రాజేష్ ధర్మవరంలోని నాగులూరు సొంత గ్రామం. మండలం లోని బావి చెరువులలో వివాహం చేసుకున్నారు. ఏడు సంవత్సరాలుగా భార్య భర్తలు విడి విడిగా ఉండడంతో ఆత్మహత్యకు పాల్ప డినట్లు సమా చారం. మృతికి గల కారణాలను పోలీసులు విచారణలో తెలియాల్సింది. ఈ విషయం తెలుసు కున్న స్థానిక ట్రైన్ ఎస్సై ప్రదీప్ రాజు, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతుకి గల కారణాలను స్థాని కులు అడిగి తెలుసు కున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు సోదరుడు బాలచంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పగులే వెన్నెలై.. వెలుగుతున్న వీధిలైట్లు

## – ప్రజలపై విద్యుత్ అదనపు భారం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండలం లోని పలగలపల్లి గ్రామంలో పగలు, రాత్రి పగులు అనేది తేడా లేకుండా వీధిలైట్లు వెలుగు తూనే ఉన్నాయి. విద్యుత్ చార్జీలు ఎంతగా పెరుగుతున్న విద్యుత్ ఆదా చేసు కుని విద్యుత్ చార్జీలను తగ్గించుకో వడంలో అటు పాల కులు ఇటు అధికా రులు విఫలమవు తున్నారు. గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన విధి దీపాలు నిత్యం రాత్రి పగలు అని తేడా లేకుండా వెలుగులు చిమ్ముతూ ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఎల్ ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అయితే వాటిని రాత్రి పూట వెలిగించి పగటిపూట ఆర్పే యాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా రాత్రి పగలు అని తేడా లేకుండా పగటి కూడా గ్రామాల్లో విద్యుత్ దీపాలు వెలుగుతూ ఉండ టంతో వీధి దీపాలను పగటిపూట కూడా లైట్ లను ఆఫ్ చేయకపోవడంతో ప్రజలు దారిలో వెళ్లే వారు కూడా ఇటు అధికారులు పాలకులు కూడా పాపం విధి దీపాలను ఆరిపోవడం మర్చిపోయారేమో అని చర్చించుకుం టున్నారు. కానీ వాటి నిర్వహణపై గ్రామ సర్పంచులు. వారు దృష్టి సారించక పోవడంతో పంచాయ తీలకు విధి దీపాల విద్యుత్ చార్జీలు భారంగా మారాయి. సాధారణంగా ఒక ఎల్ఈడి బల్బు ఒక రాత్రంతా వెలిగితే ఒక యూనిట్ విద్యుత్ ఖర్చు అవుతుంది. అదే పగలు కూడా వెలిగితే మరో యూనిట్ అదనంగా ఖర్చవుతుంది. ఈ కారణంగా పగటిపూట అనవసరంగా వెలిగే బల్బులకు విద్యుత్ చార్జీలను పంచాయ తీలు చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటికైనా పాలకులు గ్రామాలను పగటిపూట స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధిలైట్లు ఆఫ్ చేయించేలా ప్రజలకు సైతం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తి

## - పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని ఆర్డీటీ స్టేడియం వద్ద తాగునీటి పైప్ లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావడంతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు, ఆకుతోటపల్లి, ఎస్కేయూనివర్శిటీ, ఇటుకలపల్లి, చిన్నకుంట, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. అయితే ఆర్డీటీ స్టేడియం వద్ద ఈ తాగునీటి పైప్ లైన్ పగిలిందని, విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా గ్రామస్థులకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని సమాచారం అందించారన్నారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని మొత్తం రంగంలోకి దింపారు. పైప్ లైన్ పనులు భారీ యంత్రాలతో చేయాల్సి ఉండటం.. అందునా బెంగళూరు, చెన్నై హైవేల మార్గం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉంటుందని భావించారు. అందరికీ ముందస్తు సమాచారం అందించి గత నెల 26న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వారం రోజుల లోపు ట్రాఫిక్ సమస్య



లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి పనులు ప్రారంభించారు. అనంతపురం నగరం నుంచి పంగల్ రోడ్డు వైపు, పంగల్ రోడ్డు నుంచి అనంతపురం నగరం వైపు వాహనాలు రాకుండా ట్రాఫిక్ మళ్లించారు. వాహనాలన్నీ రాప్తాడు మీదుగా అనంతపురం వచ్చేలా చూశారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి తెల్లవారుజామున 2గంటల లోపు ఒక దశ మరమ్మతులను పూర్తి చేశారు. అప్పటి నుంచి కృష్ణంరెడ్డి పల్లి, చియ్యేడుకు నీరు పంపింగ్ ప్రారంభించారు. ఆ తర్వాత మరమ్మతులను ఆపకుండా కొనసాగిస్తూ.. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశారు. అన్ని గ్రామాలకు నీరు సక్రమంగా సరఫరా అవుతోందా లేదా అన్నది ఎమ్మెల్యే ఆరా తీశారు. భవిష్యత్ లో పైప్ లైన్ భద్రత గురించి అధికారులను ఆరా తీశారు. వ . ఎక్కడ ఇబ్బంది వచ్చే అవకాశం ఉందని తెలిసినా.. ముందస్తుగానే పనులు చేపట్టాలన్నారు. రెండు రోజుల పాటు ప్రజలకు, వాహనదారులకు కొంత వరకు అసౌకర్యం ఏర్పడిందని.. మరమ్మతు పనుల దృష్ట్యా వారు కూడా అర్థం చేసుకోవాలని కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# జేఎల్‌ఎం గ్రేడ్-2లకి ఏపీఎస్ ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాల్సిందే

**అనంతపురం, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ గ్రేడ్-2లకు నూతన సర్వీసు రద్దుచేసి ఏపీ ఎస్ ఈ బీ సర్వీస్ రూల్స్ అమలు అమలు చేయాల్సిందేననీ లిగ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్- 5 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం గుత్తినందు డివిజన్ స్థాయి సమావేశం స్థానిక వసుధ ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. మల్లికార్జునరెడ్డి, అనంతపురం జిల్లా కన్వీనర్ లివెంకట్ నాయక్‌లి లు మాట్లాడుతూ చాలా కాలంగా విద్యుత్ సంస్థలో జే ఎల్ ఎం గ్రేడ్-2లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కొరకు అనేక సార్లు విద్యుత్ యాజమాన్యం దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా నియమింపబడిన కార్యనిర్వహకులు ప్రమోష న్ ద్వారా వారందరినీ వివిధ శాఖలకు కేటాయిం చడం జరిగిందని వారన్నారు. వారందరికీ కూడా వారి శాఖలోని పాత



ఉద్యోగులకు అమలవుతున్న సర్వీస్ రూల్స్ ని అమలు చేస్తున్నారని కానీ విద్యుత్ యాజమాన్యం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పాత ఉద్యోగులకు అమలవుతున్న సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా కేవలం గ్రేడ్-2లకి మాత్రమే కొత్త సర్వీస్ రూల్స్ తెచ్చి కొత్త బానిస వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని వారు విమర్శించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాయకత్వం వహించారు. అనంతరం గుత్తి డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది గుత్తి డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా యాదవ సురేష్ జనరల్ సెక్రటరీగా నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా భాస్కర్ నాయక్ , శరత్ అదేవిధంగా ట్రెజరర్ గా ప్రవీణు ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఖాదర్బాషా విజయ్ సహాయ కార్యదర్శులుగా శంకర్ సంతోష్ ధనుంజయ పరుశురాం నాయక్ కార్యవర్గ సభ్యులుగా రామాంజనేయులు మహేష్ రఘు సలీం హరిగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

# కూటమి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

## - మేయర్ మహమ్మద్ వసీం విమర్శ

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి పాలనలో అభిరుద్ది జరగకపోగా అన్ని వ్యవస్థలు నిర్వీ ర్యం



చేశారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగర పరిధిలోని 50వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం స్థానిక కార్పొరేటర్ శేఖర్ బాబుతో కలసి హెచ్ఎల్సి కాలనీలో బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండ అందించి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసారని, పేద ప్రజలను కాపాడిన గొప్ప దార్శనికుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 50వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ.3.75 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు నరేంద్ర, అనిల్, గోవింద రెడ్డి, రఘునాథ్ గౌడ్, మహబూబ్ బాషా, శివమ్మ,రవి పాల్గొన్నారు.

# చందకచెర్లలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో ఆదివారం వైఎస్సార్సీపి నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వజ్రా భాస్కర్ రెడ్డి, అదేవిధంగా నియోజకవర్గం సమన్వయకర్త ఈరలకప్ప, మండల అబ్జర్వర్ మధుమతి రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వ క్కళిగా అనుబంధ విభాగాల అధ్యక్షులు రంగే గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీకి చెందిన కమిటీలను ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో పార్టీని పటిష్టం చేయాలని వారు నాయకులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించకపోవడంతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. నాయకులు ఐకమత్యంగా పనిచేస్తూ వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఈరలకప్పను, ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నదే లక్ష్యంగా పెట్టుకుని నాయకులు పనిచేయాలన్నారు. గెలిపించుకోవాలని నాయకులకు వారు సూచించార ు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, మండల ఎంపీపీ కవితా సత్యనారాయణ, ఎంపీటీసీ గోపాల్ నాయక్,మాలే రంగప్ప, సర్పంచులు కరియన్న, జయరాం, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు శేషాద్రి, మంజునాథ్, శివానంద్, మడకశిర పట్టణ ఉపాధ్యక్షులు గోపి, కౌన్సిలర్ సీనా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయ పద్మ హనుమంతు, మడకశిర పట్టణ ఉపాధ్యక్షులు గోపి,నాగేష్, మడకశిర టౌన్ సెక్రెటరీ అంజలి,నాగరాజు, సీనియర్ నాయకులు కళ్ళుమరి శ్రీరాములు, శ్రీరామ్ రెడ్డి,జిల్లేడు గుంట మంజు, టీడీపల్లి హనుమంతు,నాగభూషణ్ రెడ్డి, బాలరెడ్డి,నరేష్ రెడ్డి,నీలకంఠాపురం తిప్పేస్వామి, నాయకులు పంచాయతీ అధ్యక్షులు నారాయణస్వామి రుద్రప్ప, నరసింహప్ప, దివాకర్, తిమ్మారెడ్డి, రవి, కమ్మర మూర్తి, తిమ్మరాయప్ప, శ్రీనివాసులు, సుధాకర్,, జి ఆర్ రమేష్, ఎట్టి మంజు, గంగాధర్, రామంజి నాయక్, ఏ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం లభ్యం



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని కోడిగేనహల్లి పంచాయతీలో అనుమానాస్పద స్థితిలో మహిళ హత్య చేసిన సంఘటన వెలుగు చూసింది పోలీసులు తెలిపిన విరాల మేరకు అగ్రిగోల్డ్ లేఅవుట్ ఎదురుగా ఉన్న సెయింట్ మేరీ స్కూల్ వెనకాల ప్రాంతంలో సన్నక్క (50) మృతదేహం లభ్యమయింది. మహిళ హిందూపురం రూరల్ చెక్ పోస్ట్ కంపెనీలో హెల్పర్గా పనిచేస్తుంది అయితే మహిళ శనివారం రాత్రి హత్య అయినట్టుగా పోలీసులు నిర్ధారించారు స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసామాని అక్కడికి క్లూస్ టీం చేరుకొని ఆనవాళ్లు గుర్తించారు అనంతరం మృతదేహాన్ని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఇది కావాలని చేసిందా మత్తు పదార్థాలు సేవించి మహిళను హత్య చేశారా అనేటువంటిది స్థానికల్లో కలుగుతున్న అనుమానం.కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న మన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..

**– ప్రభుత్వ విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అణగదొక్కేందుకేనా జీవో జారీ**

**– విద్యార్థులను రాజకీయాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం కొత్త జీవో**

**– పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను అంబేద్కర్ విగ్రహం దగ్ధం**

**– ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**

**– ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శు క్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి తీవ్రంగా ఖండించారు. అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హనుమంతరాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,, ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ జీవో రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్ కార్తీక్ యశ్వంత్ అక్బర్ సురేష్ యశ్వంత్ ఉమేష్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా రక్షణ కోసం జనసేవా దళం

**– సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దేశ ప్రజా రక్షణ కోసం జనసేవా దళంస్థాపించబడిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్ పేర్కొన్నారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జనసేవా దళ్ శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ శిక్షణ శిబిరం, పార్టీ ప్రజా సేవా ఆలోచనలకు జీవం పోసే విధంగా సాగింది.ఈ శిబిరానికి సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షత వహించగా, శిక్షణను రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ వి. జాన్సన్ బాబు, సీనియర్ జనసేవాదళ్ నేత కే.వై. ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్, జిల్లా ఇన్స్ట్రక్టర్లు ఎస్. రమణ, ఎం. ఆనంద్ నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శిబిరాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించిన సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... ప్రజల కోసం పని చేయాలన్న తపనతో తయారయ్యే ప్రజాయోధులే 'జనసేవా దళం'. స్వార్థరహిత ప్రజాసేవకు జీవితాన్ని అంకితమిచ్చిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జీవితం మనందరికీ స్ఫూర్తి అన్నారు. ఆయన స్థాపించిన జనసేవా దళం నేడు ప్రజల సమస్యలపై స్పందించే ఒక శక్తివంతమైన వేదికగా మారిందన్నారు. "జనసేవా దళ్ ముఖ్య ఉద్దేశాలుగా శ్రమజీవుల సమస్యలపై స్పందన,విపత్తుల సమయంలో సహాయక చర్యలు,ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు,పారిశుద్ధ్య, సామాజిక చైతన్య కార్యక్రమాలతో "రాజకీయంతో పాటు ప్రజల మధ్య సామాజిక బాధ్యతతో పని చేయాలన్న ఆశయంతో జనసేవా దళ్ స్థాపించామన్నారు. సేవే సమాజాన్ని మార్చే మార్గం అని జనసేవా దళం మానవతా విలువలపై ఆధారపడి, ప్రతి వీధిలో, ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పందించే బృందంగా ఎదగాలన్నారు. ముఖ్యంగా యువత దీనిలో చురుకుగా భాగస్వాములు కావాలని, "ఈనెల 12,13 వ తేదీల్లో జరగనున్న అనంతపురం సిపిఐ జిల్లా మహాసభల్లో పెద్ద ఎత్తున జనసేవ ఎర్రదళం వాలంటీర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు: లింగమయ్య, పద్మావతి, బి.రమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: కుల్లాయి స్వామి,సీపీఐ నగర సహాయ కార్యదర్శి: వి.కృష్ణుడు,నగర నాయకులు: అల్లిపిరా, ఎల్లుట్ల నారాయణస్వామి, జానకి, జయలక్ష్మి, చంద్ భాష, గదిలింగప్ప, రాజు, రహంతుల్లా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శిశ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మంజునాథ్,సీపీఐ నగర సమితి సభ్యులు: మున్న, ప్రసాద్, అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయపరమైన ఆలోచనే సైన్స్

**– జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మనం ఆలోచించే శాస్త్రీయపర మైన ఆలోచనే సైన్స్ అని, ప్రశ్నించడం రుజువులు అడగడం సైన్స్ తత్వమని జెవివి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక 18వ నగర మహాసభ న్యూటన్ జూనియర్ కాలేజ్ లోని మీటింగ్ హాల్ లో జరిగింది.నగర గౌరవాధ్యక్షులు ఎస్.గాంగే నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎప్పుడు మనం ఆలోచించే విధానంలో మార్పు తీసుకొస్తుందని రుజువులు లేకుండా ఇతరులు చెప్పేదాన్ని నమ్మదని తప్పనిసరిగా ప్రశ్నిస్తుందని అన్నారు. సమాజంలోని అశాస్త్రీయ ప్రచారాన్ని నమ్మదని అలాంటి వాటితో విభేదిస్తుందని అన్నారు.జనవిజ్ఞాన వేదికలో పనిచేయడం అంటే ఆలోచనలో సరైన మార్పుడావడమే అలాంటి మార్పు రాగలిగిన వాళ్ళు మాత్రమే పని చేయగలరని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. సైన్సు తెలియడం వేరు ఆచరించడం వేరని ఆచరించినప్పుడే దాని ఫలితం కనిపిస్తుందని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ. చంద్రశేఖర్ తెలియజేశారు.నగర మహాసభలో "సమకాలిన పరిస్థితుల్లో సైన్స్ ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై ఆయన మాట్లాడుతూ గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు అందరు కూడా మానవాళి అభివృద్ధికై ఎన్నో రకాలైన ప్రయోగాలు చేస్తున్నారని అయినప్పటికీ వారి కృషికి తగ్గ ఫలితం గానీ సహకారం ఉండడం లేదని అన్నారు. ప్రపంచంలో ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా సైన్సును సరైన పద్ధతిలో ఉపయోగించడం తప్ప మరో మార్గం లేదని సైన్స్ నిర్లక్ష్యం చేసినటువంటి దేశాలు అభివృద్ధి చెందవన్నారు. సైన్స్ ఉపయోగించుకుని చిన్న చిన్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయని వాటితో మనం పోటీ పడలేకపోవడం మనకున్న ఆలోచన విధానంలో మార్పు రాక పోవడమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సైన్స్ ఒక అడుగు ముందుకేస్తే దాన్ని వ్యతిరేకించే వాళ్ళు మాత్రం నాలుగు ఆడుగులు ముందుకు చేస్తారని దాన్ని తట్టుకొని నిలబడగలగాలంటే చాలా పటిష్టంగా పనిచేయవలసి ఉంటుందని జెవివి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.శాస్త్రీయ దృక్పథాన్ని ఆచరించి అన్వయించు కున్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుందని అటువంటి ప్రయత్నం జరగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా కార్యదర్శి కెంచా లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్, జిల్లా నాయకులు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, లింగమయ్య నాయకులు రమణయ్య సమత జిల్లా కన్వీనర్ డాక్టర్ పి.ప్రసూన,సమత నాయకులు నాగరత్నమ్మ, శశికళ, లలిత లక్ష్మి,జెవివి నాయకులు రామిరెడ్డి, వీరరాజు, ప్రసాద్ రెడ్డి,తిరుపాలు, అర్జున్ నాయక్,గోపాల్ నాయక్,ప్రసాద్, లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర,బాబ్జాన్ షాజహాన్ పాల్గొన్నారు.



## ఒప్పంద పత్రాలు అప్పగింత

కదిరి, మేజర్ న్యూస్: పిఎం సూర్య గార్ ముఫ్త్ బిజిలి యోజన పథకం లో భాగంగా పట్టణంలోని తేరు బజార్ లో నివాసం ఉండే ప్రసాద్ 3 కే డబ్ల్యూ ఎస్ రూఫ్టప్ సోలార్ ఇన్స్టలేషన్ చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా కదిరి డి2 సెక్షన్ ఏఈ చెన్న క్రిష్ణయ్య ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అలాగే వినియోగ దారుడికి ఒప్పంద పత్రాన్ని అందచేయడం జరి గింది. 3కేడబ్ల్యూ ఎస్ సోలార్ వేసుకోవడం 78000/- సబ్సిడీ వస్తుంది. 25 సంవత్సరాలు కరెంట్ బిల్లు ఉండదు అని, మన ఇంటి అవసరా లకు పోను మిగినిన విద్యుత్ ను గ్రిడ్ కు కనెక్ట్ చేయడం వల్ల అదనపు ఆదాయం కూడా ఉంటుది.సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ సోలార్ ఇన్స్టాల్ చేసుకోవాలని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డి2 సెక్షన్ ఏఈ చెన్న క్రిష్ణయ్య ,లిఖిత్ కుమార్ రెడ్డి వెండర్ ఎల్ ఎస్ అల్లాబకాశ్, షాబాజ్ ,అయాజ్ ఖాన్ పాల్గొన్నారు.






# పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వం

## అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన వ్యక్తం

హిందూపురం మేజర్ న్యూస్: పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవే నని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం పాఠశాలల ఫీజుల దోపిడీని, పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు.. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని నరసింహ మూర్తి పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.

ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. "విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, మొహమ్మద్అలీ, వినీత్, కళాందర్, ప్రభాకర్, దీపక్, కార్తీక్, వర్ధన్, సిద్ధార్థ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా మెగా డాన్స్ కాంపిటీషన్...

## - చిరు పాటలకు ఉర్రూతలూగించే విధంగా స్టెప్పులు వేసిన డాన్సర్లు




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : చిరంజీవి అఖిలభారత యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో మెగా అభిమానులు డాక్టర్ పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా అనంతపురం జిల్లా స్థాయి డాన్స్ కాంపిటీషన్ నిర్వహించారు. అనంతపురం అశోక్ నగర్ భూపాలం ఫంక్షన్ హాల్లో ఈ వేడుక కనుల విందుగా జరిగింది. రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నృత్య పోటీల్లో ప్రథమ బహుమతిగా గుత్తి ఆర్ ఆర్ టీం గెలుచుకోవడం జరిగింది. ఇందుకు జడ్జిలుగా కత్తి విజయ్ కుమార్, గణేష్ డాన్స్ అకాడమీ మాస్టర్ చాంద్ భాషా వారి పర్యవేక్షణలో జరిగింది. రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు అంగడి చలపతి రాష్ట్ర రామ్ చరణ్ జిల్లా అధ్యక్షుడు ఇమామ్ హుస్సేన్ మాజీ అధ్యక్షుడు షామీర్ పునీత్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేసిన రూరల్ పోలీసులు

తాడిపత్రి, మేజర్ న్యూస్ : తాడిపత్రి రూరల్ పరిధిలోని అనంతపురం బైపాస్ రోడ్డు నందు సీఐ శివంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు వాహనంనడిపేటప్పుడు లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనలను పాటించాలని తెలిపారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.సరైన పత్రాలు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు ఎం.వి.ఐ చలనాలు విధిస్తున్నట్లు తెలిపారు.



# ఘనంగా అర్బన్ బ్యాంక్ 109వ మహాజనసభ సమావేశం..




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవరాయ భవన్ లో అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 109వ మహాజన సభను అర్బన్ బ్యాంకు చైర్మన్ జె.ఎల్.మురళీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎన్ వెంకటేష్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారిని ఈ. అరుణ్ కుమారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్ మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ అనంతపురం ప్రజల ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని పేద మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడానికి సామాన్యులకు అత్యంత చేరువుగా బ్యాంక్ కార్యకలాపాలు అందజేస్తున్నాయని పేద మధ్యతరగతి కుటుంబాల లో ఆర్థిక వెలుగులో నింపడానికి మా పాలకవర్గం సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని బ్యాంక్ ఎన్ పి ఏ 0% కలిగి ఉందని బ్యాంక్ యొక్క 2024 / 25 సంవత్సరానికి గాను బ్యాంక్ షేర్ హోల్డర్లకు డివిడెంట్ ను 9.5 శాతం ప్రకటించడం జరిగిందని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నెఫ్ట్ , ఆర్టిజిఎస్ తోపాటు త్వరలోనే ఏటీఎం కార్డు సదుపాయాలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి ,డి సి ఎం ఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారిని అరుణ్ కుమారీ ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అర్బన్ బ్యాంక్ కొనసాగిస్తున్న బ్యాంకింగ్ కార్యకలాపాలు అభినందనీయమని జిల్లాలో అనేక జాతీయ బ్యాంకుల సైతం అర్బన్ బ్యాంక్ పోటీలు పడి అగ్రస్థానంలో కొనసాగుతోందని భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంక్ సేవలో ఇలాగే ఉండాలని వారు కొనియాడారు. కార్యక్రమానికి బ్యాంకు సీఈఓ ఎం విజయభాస్కర్, వైస్ చైర్మన్ లు వడ్డే సుబ్రహ్మణ్యం ఎం చంద్రశేఖర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, పి కృష్ణకుమార్, బి.రమణయ్య, గోల్డ్ భాష , రోళ్ళ భాస్కర్, జె .రామాంజనేయులు ,ఎల్ .అనిల్ నాయుడు బ్యాంక్ సిబ్బంది పెద్ద ఎత్తున ఖాతాదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వోడా ఫోన్ ఉద్యోగి మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలోని వేపరాల క్రాస్ వద్ద, జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వోడాఫోన్ ఉద్యోగి మృతి చెందాడు. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం మాలేపల్లి గ్రామానికి చెందిన బసవరాజు (28) వోడాఫోన్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా బొలేరో క్యాంపర్ లో రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి వెళుతున్నారు. అతివేగంగా వస్తున్న బొలేరో క్యాంపర్ వాహనం వేపరాల క్రాస్ వద్దకు రాగానే అదుపు తప్పి, కల్వర్టు వద్ద రోడ్డు పక్క నున్న గుంతలోకి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బసవరాజు అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడినట్లు తెలిపారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న బసవరాజు బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని, డ్రైవర్ తప్పతాగి డ్రైవింగ్ చేయడం వల్లనే ప్రమాదం జరిగిందని, బసవరాజు కుటుంబానికి న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించి డిమాండ్ చేసినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లావణ్య ఆసుపత్రి సీజ్





అనంతపురం, మేజర్ న్యూస్: అనంతపురం పట్టణం లోని రామచంద్రనగర్ లో డాక్టర్ లావణ్యమరియు డాక్టర్ రమణా నాయక్ నిర్వహిస్తున్న లావణ్య హాస్పిటల్ నందు ఈ రోజు ఉదయం బుక్కరాయసముద్రం మండలం చదల్లా గ్రామానికి చెందిన రాధిక (34 )సంవత్సరాల వయసు కలిగిన మహిళ శస్త్రచికిత్స కోసం చేరినట్టు ఐతే శస్త్ర చికిత్స అనంతరం అధిక రక్తస్రావం కావడంతో ఆమె షాక్ కు గురి ఐ ఆసుపత్రిలోమరణించినట్టు ప్రాథమిక విచారణ లో తెలిసినట్టు సమాచారం ఐతే మరణించిన మహిళ కుటుంబానికి చెందిన బంధువులు ఆమె మృతదేహాన్ని అక్కడే ఉంచి మరణానికి శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆసుపత్రి ముందే ధర్నా చేయడం జరిగింది . ఈ ఘటనకు సంబంధించి విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జ్ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తన సిబ్బందితో కలిసి ప్రాథమిక విచారణ జరిపి తక్షణ చర్య గా ఆసుపత్రిని సీజ్ చేసినట్లు తెలిపారు, అలాగే ఈ ఘటన పై పూర్తి విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన ఓబుళపతి గత నెల క్రితం ప్రమాదానికి గురై కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఓబులపతికి మెరుగైన వైద్యం అందించడం కోసం వైసిపి యువ నాయకులు నాగులగుడ్డం దాసరి వెంకటరమణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన ఓబులపతిని హాస్పిటల్ లో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వరికకూటి లక్ష్మన్న, శివ, ఉల్లికల్లు పవన్ కుమార్ ,నాగులగుడం లక్ష్మణ, నాగభూషణం, నల్లప్ప, తిరుపాలు, ఏకే భూషణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తిడతారని దోణలో

# పడి చిన్నారులు ఆత్మహత్య





### కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు, బంధువులు

### గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆ చిన్నారికి పాలు కాచి పెట్టమని చెప్పి తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. ఆ పాలు పొయ్యి మీదు పెట్టిన చిన్నారి. తన స్నేహితురాలితో కలిసి గోరింటాకు పెట్టుకుంటూ పాల సంగతి మరిచి పోయింది. ఈ క్రమంలో పాలన్ని ఇంకిపోయి గిన్నెలు మాడిపోయాయి. మాడిపోయిన వాసనతో పాటు, పొగలు రావడంతో ఆ చిన్నారి పొయ్యిని ఆర్పింది. అయితే తల్లిదండ్రులు తిడతారనే భయంతో తన స్నేహితురాలితో కలిసి దోణ ( నీటి గుంట) లో పడి ఆత్మహత్యకు పాల్పడిన హృదయవిదారకమైన సంఘటన మండలంలోని టి. వీరాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బంధువులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెవుల ఈశ్వరప్ప, భవానీలకు 4 కూతుళ్లు, 1 కుమారుడు. చివరి అమ్మాయి శ్వేత (14) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ అమ్మాయిని ఇంట్లో ఉంచి వ్యవసాయ తోటలోకి పనులకు వెళ్లారు. వారుకున్న ఆవుల పాలను కాచి(వేడి) పెట్టాలని చెప్పి వెళ్లారు. తల్లిదండ్రులు చెప్పిన మేరకు ఉదయం 11 గంటల సమయంలో శ్వేత పాలు కాయడానికి స్టౌ మీద పెట్టింది. ఇంటి సమీపంలోనే ఉన్న మూసయ్యగారి గంగాధర, మమత కూతురైన మౌనిక (9) తో కలిసి గోరింటాకు పెట్టుకుంటూ పాల సంగతి మరిచి పోయింది. వాసన రావడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా పాలు ఇంకిపోయి, పాలగిన్నె మాడి పోయింది. తల్లిదండ్రులు తిడతారనే భయంతో స్నేహితురాలితో కలిసి ఆత్మహత్య చేసుకోవడానికి ఇంటి నుండి వెళ్లిపోయారు. వ్యవసాయ పనులకు వెళ్లిన తల్లిదండ్రులు 3 గంటల సమయంలో ఇంటికి వచ్చి ఇంట్లో చూడగా కూతురు అగుపించలేదు. పాలగిన్నె మాడిపోయింది. కొడతారనే భయంతో ఎక్కడికో వెళ్లిందని ఇరుగు పొరుగు, బంధువుల ఇళ్ల వద్ద వెతికారు. కనిపించక పోయేసరికి అడవుల్లో, పొలాల్లో వెతికారు. ఎక్కడా దొరకలేదు. సాయంత్రం ఇద్దరు అమ్మాయిలు దోణ వైపు వెళ్లారంటూ తెలిసిన వాళ్లు చెప్పడంతో గంగమ్మ జాతర జరిగే దోణ ( నీటి గుంత) వద్దకు వెళ్లి గాలించారు. అయినా కనబడలేదు. నీటిలోకి దిగి గాలించగా ఇద్దరు చిన్నారులు విగత జీవులుగా దొరికారు. ఈ ఘటన గ్రామంలో విషాదం నింపింది. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా మూసయ్యగారి గంగాధర, మమతలకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. స్నేహితురాలితో కలిసి నీటి గుంతలో పడి మృతి చెందిన మౌనిక పెద్దమ్మాయి. ఈ బాలిక స్థానిక ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. అమాయకులైన ఇద్దరు చిన్నారులు అర్ధాంతరంగా తనువులు చాలించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనను తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

---

# సిపిఐ పట్టణ మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ రాష్ట్ర మహాసభల్లో ఎన్డీఏకు రాజకీయ ప్రత్యామ్నాయం దిశగా చర్చిస్తాం

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 9, 10వ తేదీల్లోని నిర్వహించనున్న సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు డి జగదీష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుపుకొని పార్టీ జరిపిన కార్యక్రమాలను సమీక్షించుకుని మరల రానున్న మూడు సంవత్సరాలకు అనుసరించే రాజకీయ విధానాలు రూపొందించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. రాష్ట్ర మహాసభలు ఒంగోలులో 23, 25, 26వ తేదీల యందు జరుగుతాయి, అన్ని రాష్ట్ర మహాసభలు జరిగిన తర్వాత చండీగర్ లో జాతీయస్థాయి మహాసభలు సెప్టెంబర్ లో 22 నుంచి 25 నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభలలో భవిష్యత్తు కార్యచరణతో పాటు, అధికార పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి వారు అక్రమాలను ఎండగట్టడానికి వ్యూహాలను ప్ గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. రాజకీయ ప్రజా దోపిడీని ఎండగట్టడానికి సిపిఐ పార్టీ అహర్నిశలు ప్రజలపక్షాన ఉంటూ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ నెల తొమ్మిదో తేదీన గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వేలాల మంది కార్యకర్తలతో ర్యాలీ చేయడం జరుగుతుంది. అనంతరం పాత బస్టాండ్ లో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ మరియు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజా సమస్యల పరిష్కరించటం కోసం రాజకీయ వ్యూహాలను ఎదుర్కోవడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలని చర్చించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి కార్యకర్తలు, నాయకులు, మేధావులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, సిపిఐ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మ రామస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు,కార్యకర్త మధ్యన భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు టిడీపి నాయకులు మాట్లాడుతూ అను నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో శింగనమల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న శ్రావణిశ్రీ నిండు నూరేండ్లు ఆరోగ్యంగా వుండాలని కోరారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలను పరిష్కరించి ప్రజా పరిపాలన అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆయురారోగ్యాలతో జీవించాలని జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, చెరువు ఆయకట్టు సంఘం ఛైర్మేన్ బోయ సత్యనారాయణ, సీనియర్ నాయకులు చెంద్రాయుడు యాదవ్ ,దాసరి గంగాధర, చలమయ్య యాదవ్, చిన్న ఆంజనేయులు,అనిల్ కుమార్ యాదవ్ ,రహంతుల్లా,సురేంద్ర యాదవ్ ,శంకర్ రాయల్ ,జడేజా,బోయ సురేష్ ,జూలాకాలువ నాగరాజు,బెస్త నారాయణ స్వామి,పట్నం నాగేష్ ,మహేష్ యాదవ్ , సురేష్ యాదవ్,సలకంచెరువు బాలరాజు,బోయ సుధాకర్ ,ఐటిడిపి మునెంద్ర,నవీన్ , బండి పరుశురామ్ ,డాల్ వీరా,ఫకృద్దీన్ ,మాసూల ప్రకాష్ ,బోయ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---



### కార్పొరేట్ విద్యాసంస్థలను కాపాడేందుకే

# తెచ్చిన జిఓ ను రద్దు చేయాలి

### ప్రభుత్వ పాఠశాలలను జైలులా మార్చడమే నారాలోకేష్ లక్ష్యమా..?

### అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా మండలి ఆగస్టు 1వ తేదీన జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మినహాయిస్తే ఇతర వ్యక్తులు, సంస్థలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించడం, తరగతి గదుల్లోకి వెళ్లడం, విద్యార్థులతో సంభాషించడం నిషేధించబడిందని, ఈ ఉత్తర్వులు విద్యార్థులు, ఉపాధ్యాయుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించి, పాఠశాలలను జైళ్లుగా మార్చేలా ఉన్నాయని,అంతేకాక ఈ ఉత్తర్వులు విద్యార్థి సంఘాలను నియంత్రించడం, వాటి గొంతును అణచివేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని,కనుక ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన పాపిరెడ్డిపల్లి పృథ్వీ డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురం నగరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులు నిరుద్యోగుల ద్వారా అధికారంలోకి వచ్చి, ఈరోజు కార్పొరేట్ విద్యాసంస్థలను శ్రీ చైతన్య నారాయణ భాష్యం వంటి విద్యా సంస్థలను కాపాడడం కోసం ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లడానికి లేదని చెప్పి జీవో తీసుకురావడం చాలా సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం పేరుతో అనేక ప్రాథమిక పాఠశాలలను అన్యాయంగా మూసివేస్తున్నారని, చాలా ప్రభుత్వ పాఠశాలలు సరైన భవనాలు, ఆటస్థలాలు, కాంపౌండ్ గోడలు, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, కనీస సౌకర్యాలు లేక సంక్షోభంలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో ప్రైవేట్ – కార్పొరేట్ పాఠశాలలు ఆటస్థలం, గాలి, వెలుతురు లేని ఇరుకైన భవనాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా లేదా అనుమతులతో నడుస్తూ యూనిఫామ్‌లు, షూలు, ఐడీ కార్డులు, పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం వంటి ఈ పాఠశాలలు కూటమి ప్రభుత్వ నాయకుల పరోక్ష నియంత్రణలో ఉంటూ, విద్యను వ్యాపారంగా మార్చి, అధిక ధరలకు పుస్తకాలు అమ్మడం, ఫీజుల దోపిడీని కొనసాగిస్తున్నాయని. విద్యార్థి సంఘాలు ఈ అన్యాయాలను ప్రశ్నించడం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ప్రభుత్వానికి సహించరానిదిగా మారిందిని వారు ధ్దుయ్యాబట్టారు. ఈ ఉత్తర్వుల ద్వారా విద్యార్థి సంఘాలను అణచివేసి ప్రైవేట్ – కార్పొరేట్ యాజమాన్యాల దోపిడీకి, విద్యాధికారుల ఇష్టారాజ్యానికి అడ్డులేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని,అలాగే ,ఇది చాలా దారుణం అని వారు వాపోయారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఉంటే రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో (నారాయణ చైతన్య, భాష్యం )విద్యార్థులు చేసుకుంటున్నా ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరపాలని అటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం విద్యార్థి సంఘాల గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు ఏకమై ఐక్య ఉద్యమ కార్యచరణ తీసుకుంటాయని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా విద్యార్థి ఉద్యమం ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.